బడిబాటకు విశేష స్పందన

ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రుల చూపు

- నాణ్యమైన డిజిటల్ బోధన, ఉచిత పుస్తకాలు, భోజనం, దుస్తులు
- ప్రవేశాల పెంచేలా ఉపాధ్యాయుల కృషి



తిరుమలాయపాలెం పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తిరుమలాయపాలెం: ప్రభుత్వ పాఠశాల విద్యను వదిలి ప్రైవేట్ వైపు పరుగులు తీస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు కొన్నిచోట్ల ఈ ఏడాది మనస్సు మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాటలో ప్రభుత్వ బడుల్లో అందజేస్తున్న విద్య, సదుపాయాలపై అవగాహన కల్పించడంతో పాటు 'మీ పిల్లల బాధ్యత మాది' అని భరోసా కల్పించడంతో మంచి స్పందన వస్తోంది. ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టడం, డిజిటల్ విద్యాబోధనకు అడుగులు వేయడంతో పాటు ఇంగ్లిష్ బోధన చేపడుతుండడంతో తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల వైపు మొగ్గుచూపుతున్నారు.

ఎస్సెస్సీలో మంచి ఫలితాలు

ఈ ఏడాది మండలంలో పది ఫలితాలలో 92 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా మండలంలోని కాకరవాయి, కొక్కిరేణి పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించాయి. కొనేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పడిపోతుండగా గత కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించడంతో ఈ ఏడాది వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయులు బడిబాట బట్టి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి భరోసా కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ మండలంలోని ఆయా పాఠశాలల పరిధిలో ఇప్పటి వరకు సుమారు 500 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు తీసుకోగా ఈ నెల 20 వరకు నిర్వహించే బడిబాటలో మరింతమంది విద్యార్థులు చేరుతారని ఉపాధ్యాయులు ఆశాభావంతో ఉన్నారు.

సౌకర్యాలు మెండుగా..

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దుస్తులు పాఠ్య, నోట్ పుస్తకాల పంపిణీతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగి మాల్ట్, రోజు విడిచి రోజు కోడిగుడ్డు అందిస్తున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ఆడ పిల్లలకు రాఘవ ఫౌండేషన్ ఉచితంగా సైకిళ్ల పంపిణీ అమలవుతుండగా, మూడు కిలో మీటర్లకు పైగా ఉన్న గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్ కింద సంవత్సరానికి రూ.6 వేలు అందిస్తున్నారు. విశాలమైన తరగతి గదులతో పాటు ఆట స్థలాలు అందుబాటులో ఉన్నాయి.

డిజిటల్ పాఠాలు..

మండలంలోని అన్ని జెడ్పీ, కొన్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. దీంతో సులభమైన రీతిలో విద్యాబోధన చేయడంతో విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుంది. ప్రభుత్వం కూడా ఎన్‌జీఓ సంస్థల ద్వారా ఎంఓయూ కుదుర్చుకోవడంతో పాఠశాలల్లో ఆధునిక సాంకేతికత దోహదమవుతుందని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉచితంగా విద్యాబోధన సాగిస్తుండడం, ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నారు.



డిజిటల్ బోధన..

అనుకున్న స్థాయిలో కాకున్నా...



గురుకులాలు అందుబాటులో ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అటువైపు ఎక్కువగా మొగ్గు చూపుతుండడంతో అనుకున్న స్థాయిలో అడ్మిషన్లు రావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు, క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారు. ఈ విషయాన్ని గ్రామాల్లో తల్లిదండ్రులకు వివరిస్తూ మెరుగైన స్థాయిలో ప్రవేశాలు నమోదయ్యేలా అందరం సమష్టి కృషి చేస్తున్నాం.

– శ్రీనివాసరావు, ఎంఈఓ, తిరుమలాయపాలెం

కార్పొరేట్ స్థాయిలో బోధన



అన్ని పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన అందుబాటులోకి వచ్చింది. ఈ తరహా విద్యాబోధనలో విద్యార్థుల్లోనూ ఆసక్తి పెరుగుతుంది. ఇంగ్లీషు విద్య అందుబాటులో ఉంది. బడిబాట కార్యక్రమంతో అడ్మిషన్లు కూడా పెరుగుతున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో పెట్టె రూ.లక్షల భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం.

– పెనర ప్రభాకర్‌రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయుడు, తిరుమలాయపాలెం

కళాజాత..



పాటలు పాడుతున్న కళాకారులు

కూసుమంచి: బడిబాట కార్యక్రమంపై గురువారం కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ రాయల వీరస్వామి పర్యవేక్షణలో సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత నిర్వహించారు. బీరెల్లి రమణ బృందం కళాకారులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలను, వసతులను పాటల రూపంలో వివరించారు. కళాకారులు మాచర్ల కృష్ణ, మేడ ముత్తయ్య, మునగాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ రాములు

రఘునాథపాలెం: ప్రైవేట్ పాఠశాలలో పోలిస్తే ప్రభుత్వ స్కూళ్లలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నందున విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రఘునాథపాలెం ఎంఈఓ బి.రాములు అన్నారు. మండలంలోని వేపకుంట్ల ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన పాఠ్య, నోట్ పుస్తకాలతో పాటు మాజీ సర్పంచ్ రమేష్ అందించిన విద్యా సామగ్రిని గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. నాణ్యమైన బోధన, ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్నం భోజనం అందుతున్నందున తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి నారాయణ, హెచ్‌ఎం పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అబ్దుల్ జబ్బార్, శ్రీకాంత్, ఏఏపీసీ చైర్మన్ చెన్న రేణుక, అలివేలు, మణెమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల పలువురు మృతిచెందగా బాధిత కుటుంబాలకు పీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సాయం అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున సాయమందించినట్లు ట్రస్ట్ బాధ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్ జడల నగేష్, నాయకులు మంగీలాల్, ఉన్నం రాజశేఖర్, సిరిగద్దె ఉపేందర్, గోళ్ల లింగయ్య, వెంకట్, యాకూబ్‌రావు, సైపుద్దీన్, శ్రీనివాస్, గురవయ్య, నవీన్, సలీం, రషీద్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కుబేర
వినోద	సితారే జమీన్ పర్
ఆదిత్య	8 వసంతాలు
శ్రీనివాస	కుబేర

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	66	చుక్కకూర	3
బీర	36		20
దొండ	18	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	76	గోంగూర	4
గోరుచిక్కుడు	46		20
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	45		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	30		40
క్యారెట్	44	పుదీన	1
క్యాప్సికం	72		20
బీట్‌రూట్	40	-ఖమ్మం వ్యవసాయం	

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- పాలేరు స్పెషల్ ఆఫీసర్ రమేష్



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రమేష్

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని పాలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమేష్ సూచించారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో గురువారం సమావేశమైన ఆయన సూపరింటెండెంట్ డాక్టర్ కృపా ఉషశ్రీ ద్వారా వివరాలు ఆరా తీయగా ఎక్స్‌రే, ఆల్ట్రాస్కానింగ్, ఆర్‌ఓ ప్లాంట్, జనరేటర్ సమకూర్చాలని ఆమె కోరారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. ఓపీ సంఖ్య, ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలని తెలిపారు. మరో రూ.20 కోట్లతో ఆస్పత్రి భవనాలు నిర్మిస్తున్నందున ప్రజల్లో భరోసా కల్పించేలా వైద్యసేవలు ఉండాలన్నారు. ఆ తర్వాత ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు. అర్హులందరికీ ఇల్లు మంజూరవుతాయనే అంశంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ తహసీల్దార్ విల్సన్, ఎంపీఓ సూర్యనారాయణ, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర సభలను జయప్రదం చేయండి



ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 21, 22 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు నుంచి టేకులపల్లి బ్రిడ్జి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య, సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్ మాట్లాడుతూ.. 21న నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి తెలంగాణలో ఉన్న వివిధ కార్మికులతో ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, నాయకులు బొమ్మకంటి రమేష్, బానోతు రవి, బజారు, శ్రీను, తిరపయ్య, శోభన్, జయరాజ్, రామరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏదులాపురంలో సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంరూరల్: ఏదులాపురంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ గురువారం విన్నవించారు. ఈ మేరకు ఏదులాపురం పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసిన ఆయన పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు ఇస్తామని చెప్పడంతో కొంతమంది బేస్‌మెంట్ వరకు ఇళ్లు నిర్మించుకున్నారని అనంతరం ఒక్క పైసా కూడా రాకపోవడంతో వారు అప్పుల పాలయ్యారని వారికి ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలని కోరారు. కబ్జా కోరల్లో ఉన్న ఈదులచెరువును రక్షించాలని కోరారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వాకర్లు

ఖమ్మం స్పోర్ట్స్: అంతర్జాతీయ యోగా డేను విజయవంతం చేయాలని కోరుతూ నగరంలోని పెవిలియన్‌గ్రౌండ్ వాకర్స్, వర్ధమాన్ యోగా సెంటర్ ఆధ్వార్యాన గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వాకర్లు రామనాథం, శ్యామ్‌బాబు, పిట్టల నాగేశ్వరరావు, విజయ్, వెంకట్, మందా వెంకటేశ్వర్లు, సావిత్రి, భాగ్యలక్ష్మి, యోగా నిపుణులు మమత, తదితరులు పాల్గొన్నారు.

లకారం ట్యాంక్‌బండ్‌పై..

మూడు రోజులుగా యోగా శిక్షకురాలు ఆశ ఆధ్వర్యాన లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఉచిత యోగా కార్యక్రమం నిర్వహించారు. దీనిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యోగా శిక్షకురాలు కోరారు.

భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం

కామేపల్లి: భూ భారతితో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం పండితాపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కొండాయిగూడెం పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, తహసీల్దార్ సుధాకర్, ఆర్‌ఐ సక్రు, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్లా నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణంలో నష్టం లేకుండా చూడాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: మండలంలోని కాచిరాజుగూడెం నుంచి చింతపల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణంలో పలు ఇళ్లు దెబ్బతిని ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని రోడ్డు వెడల్పును కుదించి నిర్మాణం చేపట్టాలని కోరుతు గురువారం సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం ఎంపీఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. వెంకటరమణ, మురళి, రామయ్య, రామారావు ఉన్నారు.

బియ్యం వితరణ



బియ్యం అందజేస్తున్న వెంకటేశ్వర్లు

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపూడిలో ఇటీవల మృతి చెందిన కాంపాటి వెంకమ్మ కుటుంబానికి మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు చేయూతగా నిలిచారు. ఈ సందర్భంగా గురువారం ఆమె కుటుంబాన్ని పరిమర్శించి 50 కేజీలు బియ్యం అందజేశారు. గుండ్ల ముత్తయ్య, కాంపాటి వెంకన్న పాల్గొన్నారు.

అమరావతినగర్‌లో అగ్నిప్రమాదం

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని పాండురంగాపురం అమరావతినగర్‌లో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. స్థానికంగా చెత్తకుప్పలో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు పెరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అయితే, కొందరు సమయస్ఫూర్తితో వ్యవహరించి మంటలు ఆర్పుతుండగా, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని పూర్తిగా ఆర్పివేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకుప్పకు మంట పెట్టడంతోనే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.

డ్రైయినేజీ పనులు పూర్తి చేయాలి



పనులు పరిశీలించి కార్పొరేటర్, ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ఐటీ హబ్ నుండి జిల్లా కోర్టు మీదుగా అల్లీపురం రోడ్డు జరుగుతున్న స్ట్రోమ్ వాటర్ డ్రైయినేజీ పనులను కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం పరిశీలించారు. ఎస్ఈ రంజిత్‌తో కలిసి పనులను పరిశీలించిన కమిషనర్ పనుల పురోగతిపై ఆరా తీశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కచ్చా కాల్వలను శుభ్రం చేయాలని, డ్రైయినేజీ నిర్మాణ పనులను త్వరతగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్యాంగ్‌వర్క్ పక్కాగా జరగాలన్నారు.

డ్రైవర్ వేతనంలో కోత..

17వ డివిజన్ స్వచ్ఛ ఆటో డ్రైవర్ జానకిరాములుపై వచ్చిన ఫిర్యాదుపై కమిషనర్ విచారణకు ఆదేశించారు. ప్రజలతో అగౌరవంగా మాట్లాడినందుకు గాను సదరు డ్రైవర్‌కు సంబంధించి 2025 జూన్ నెలలో 3 రోజుల వేతనంలో కోత విధించాలని శానిటరీ సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. కార్మికులు, సిబ్బంది, ఉద్యోగులు నగర ప్రజల పట్ల గౌరవంగా నడుచుకోవాలని కమిషనర్ హెచ్చరించారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలు తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఖమ్మంక్రైం: నగరంలోని పలు కీలకమైన రహదారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు కమాన్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో కిలోమీటర్ల మేరా ఫుట్‌పాత్‌ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించారు. ఈ రోడ్లపై వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఏర్పడుతోందన్నారు. నగరంలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రతీ రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామన్నారు. ఈ మేరకు వ్యాపారులు పోలీసులకు సహకరించాలని సూచించారు.

ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలి



ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపైకి వస్తే సీజ్ చేయడంతో పాటు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వొంగూరి వెంకటేష్ మాట్లాడుతూ... విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నేటికీ రెండు వారాలు కావస్తున్నా స్కూలు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండానే రోడ్లపైకి వస్తున్నాయన్నారు. జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల యజమాన్యాలు ఇప్పటికీ దరఖాస్తులు చేయకుండానే బస్సులను తిప్పుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం ఆర్టీఓ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, కార్తీక్, సందీప్, నవీన్, సతీష్, ఉమర్, అనిల్, అఖిల్, ఉమేష్, సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' చట్టం సమగ్రంగా అమలు చేయాలి



మాట్లాడుతున్న బుర్రి ప్రసాద్

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సమగ్రంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, గౌర్రె ప్రసాద్ డిమాండ్ చేశారు. ఖమ్మంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధి హామీ పనులు సంవత్సరానికి 200 రోజులు కల్పిస్తూ రోజుకి రూ.600 వేతనం ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో రూ.3 లక్షల కోట్లు కేటాయించాలని పెండింగ్ బిల్లులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు, కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరావు, రాములు, సంగయ్య, కెవి.రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రత్తమ్మ , రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో నికరాదాయం



మొక్క నాటుతున్న ఏఓ తారాదేవి

కామేపల్లి: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు నికరాదాయం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి అన్నారు. గురువారం బాసిత్‌నగర్‌లో ధరావత్ బాలునాయక్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. సాగుకు అవసరమైన మెళకువలు, శిక్షణతో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దీపక్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, ధరావత్ వీరన్న, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



ఖమ్మంమయూరిసెంటర్: డీసీసీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

- **ఖమ్మంమయూరిసెంటర్:** దేశం కోసం నిస్వార్థంగా పనిచేసే శ్రామికుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం డీసీసీ కార్యాలయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించుకున్నారు. . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా మహిళ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొత్తా సీతారాములు, మైనారిటీ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్, మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ గౌస్, ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, నాయకులు మద్దినేని రమేష్, మిక్కిలినేని నరేంద్ర, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, చామకూరి వెంకటనారాయణ, వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంపీ క్యాంప్ కార్యాలయంలో..

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఖమ్మంలోని గట్టయ్యసెంటర్‌లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు ఉన్నారు.

- **తిరుమలాయపాలెం:** మండలంలోని బచ్చోడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కేక్ చేసి పంచిపెట్టారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి, గుర్రాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల అశోక్, షేక్ కరీం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లిలో..

- **నేలకొండపల్లి:** రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ఆచార్లగూడెం గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ సర్పంచ్ పులి నిర్మల రెడ్డి, భద్రయ్య, వెంకన్న , బొందయ్య, మేకల వెంకటేశ్వర్లు , మాగం సైదులు, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.
- **కామేపల్లి:** మండలంలోని కొత్తలింగాల క్రాస్ రోడ్డులో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, దమ్మలపాటి సత్యనారాయణ, రెడబోత్ గోపిరెడ్డి, హన్మంతరావు, ధరావత్ అనురాధ, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ సరిరాంనాయక్, వేణు, నాగేశ్వరరావు,